16, 17 తేదీల్లో బాలోత్సవం సందడి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి బాలోత్సవం రెండో పిల్లల పండుగ డిసెంబర్ 16, 17 తేదీల్లో తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు 29 రకాల పోటీలను ఎల్‌కెజి నుంచి పదో తరగతి వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎం.నాగార్జున ఓ ప్రకటనలో తెలిపారు. అకడమిక్, కల్చరల్, హస్తకళలు, క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా బాలోత్సవం బ్రోచర్‌ను గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రెండు రోజుల పిల్లల పండుగ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, టిటిడి, మున్సిపల్ స్కూల్స్ నుంచి పెద్దఎత్తున పాల్గొనేలా ప్రోత్సహించాలని బాలోత్సవం అధ్యక్షులు నడ్డినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల గురునాధం, గురునాధం, రెడ్డెప్ప, తహసున్నీసా, మునిలక్ష్మి, సుజాత, బాలాజీ చౌదరి, మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

తిరుమల కల్యాణకట్ట క్షురకులకు...

తొలగిన కెవొడి కష్టాలు



క్షురకుల సమస్యలు వివరిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం తమ దగ్గర పనిచేస్తున్న కార్మికుల పట్ల అధర్మంగా వ్యవహరిస్తోంది. కార్మికులకు పని ఒత్తిడి కారణంగా, కెవొడి పేరుతో (ఉద్యోగుల తొలగింపు) అకారణంగా తొలగిస్తోంది. తొలుత కల్యాణకట్టలో కెవొడి విధానాన్ని అమలు చేసి 19 మంది క్షురకుల పట్ల కఠినంగా వ్యవహరించడమే గాకుండా ఆర్నెళ్లు, ఏడాది పాటు డ్యూటీలకు రావద్దంటూ ఆంక్షలు విధించారు. ఓ మహిళా క్షురకురాలు గుండు గీస్తున్న సందర్భంలో కరెంట్ పోవడంతో సెల్‌ఫోన్ టార్చి వేసి ఓ చిన్నారికి గుండు గీసింది. అయితే కరెంట్ పోయిన సందర్భంలో గుండు ఎందుకు చేశావంటూ అధికారులు ఆమెను ఆర్నెళ్ల పాటు డ్యూటీకి రావద్దంటూ కెవొడి పేరుతో నిలిపేశారు. అలాగే మరో మహిళ క్షురకురాలు నాలుగు రోజుల పాటు సెలవు తీసుకుంది. ఐదో రోజు ఆబ్సెంట్ కావడంతో మూడు నెలల పాటు డ్యూటీకి రావాల్సిన పని లేదంటూ నిలిపేశారు. అలాగే ఓ పురుష క్షురకునికి రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో డ్యూటీకి రాలేదు. దీంతో అతనిని ఏడాది పాటు విధులకు రావద్దంటూ ఆంక్షలు విధించారు. ఇలా చెప్పుకుంటూ పోతే అకారణంగా 19 మందిపైన వేధింపులకు గురిచేస్తూ నిలిపేశారు. దీంతో పెద్దఎత్తున సిఐటియు ఆధ్వర్యంలో క్షురకులు ఆందోళనకు దిగారు. ఒకానొక సమయంలో తాము కెవొడి విధానం ఎత్తేయాలంటూ మెరుపు సమ్మె చేశారు. అప్పటికీ టిటిడి యాజమాన్యం నుంచి స్పందన లేదు. దీంతో సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేశారు. కల్యాణకట్టలో ఖాళీగా ఉన్న పోస్టులను 114 జీవో ప్రకారం అర్హులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతిపురంలో నివాసం ఉంటున్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని వందలాది మంది క్షురకులు వెళ్లి తమ గోడు వినిపించారు. క్షురకులు, టిటిడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఫారెస్టు కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని భూమన కరుణాకర్‌రెడ్డికి వివరించారు. దీంతో స్పందించిన కరుణాకర్‌రెడ్డి కెవొడి విషయం తన దృష్టిలో లేదని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకుంటామని, అర్హులైన క్షురకులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. 2014 కటాఫ్ తేదీ కాకుండా, సిఎంతో మాట్లాడి మరింత సమయం పెంచనున్నట్లు వెల్లడించారు. దీంతో క్షురకులు హర్షం వ్యక్తం చేస్తూ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సిఐటియు చొరవతో ఛైర్మన్ హామీ



తుపాను ప్రభావం తిరుపతి జిల్లావ్యాప్తంగా వాతావరణం సోమ, మంగళవారాల్లో మేఘావృతమై ఉంది. తిరుమలలో సోమవారం కురిసిన వర్షంతో మంగళవారం చలి కొరికేసింది. దీంతో భక్తులు గదులకే పరిమితమయ్యారు. జిల్లావ్యాప్తంగా కొన్ని మండలాల్లో ఉదయం నుంచి రాత్రి వరకూ చిరుజల్లులు కురుస్తూనే ఉంది. అక్కడకక్కడ చెరువుల్లోకి వర్షపునీరు చేరుతూ కనిపించింది. కొన్నిచోట్ల పొలాల్లోకి నీరు వచ్చి చేరింది. ఏదిఏమైనా రబీలో వర్షాభావం నెలకొన్న నేపథ్యంలో ఈ వర్షంతోనైనా చెరువులు నిండుతాయని అన్నదాతలు ఆశలు పెట్టుకుని ఉన్నారు. నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదు : తహశీల్దార్

ప్రజాశక్తి-బాలాయపల్లి

తుపాను కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం తాహశీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో తుఫానుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఓ లు సంబంధిత గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటూ తుఫాను వల్ల ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ ఉండాలని ఆదేశించారు. ఇక చెరువుల పరిస్థితి ఎంత నీరు చేరుతుంది, చెరువు కట్టల దుస్థితి ఎలా ఉందని వెంటనే పరిశీలించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇక పల్లెల్లో ఈదురు గాలులకు పశు నష్టం జరగకుండా ఉండేందుకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పశువైద్యశాఖ అధికారులకు ఉందన్నారు. ఇక లోతట్టు ప్రాంతంలో గిరిజనులకు తుఫాను పై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏటి ప్రవాహం పెరుగుతుంటే వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉంటూ ఎప్పటికప్పుడు తుఫాన్ సమాచారం తాహసిల్దార్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఆర్ఐ పూర్ణ పాల్గొన్నారు.

పొలాల్లోకి వర్షపు నీరు

ప్రజాశక్తి -కోట బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడిన ద్రోణి ప్రభావంతో మండల పరిధిలో ఎడతెరిపిలేని భారీ వర్షం రావడంతో పంట పొలాలు మొత్తం పుష్కలమైన నీటితో నిండాయి. అంతేకాకుండా వాగులు, చెరువులకు వర్షపు నీరు చేరింది. రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో ఒక్కసారిగా వర్షం పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరినాట్లు ప్రారంభించ నున్నారు.

వరిలో తెల్ల చీడను నివారించండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ముందెన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ఈశాన్య రుతుపవన వర్షాలు ముఖం చాటేసాయి. దీంతో జిల్లాలో కేవలం 10 శాతం వరకే వరిని బోర్లు కింద నాట్లు వేశారు. పిలకల దశలో ఉన్న ఈ పైరును తెల్లచీడ (ఆకు ముడత) ఎక్కువగా ఆశించి నష్టపరుస్తోందని తిరుపతి వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ మెరుగు భాస్కరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పురుగు ఆకులలోని పచ్చదనాన్ని తినేసి, ఆకులను తెల్లగా మారుస్తోంది. పురుగు తీవ్రంగా ఉన్నప్పుడు ఆకులు చుట్టుకున్నట్లు కనిపిస్తాయి. మొక్కలు బలహీన పడి, దిగుబడిపై ప్రభావం చూపుతుంది . పైరుకు ఎక్కువగా యూరియా వేయడం, యూరియాతో గుళికల మందు కలిపి వేయడం, ఈ పురుగు ఉధతిని పెంచుతుంది. పైరుకు ఒకసారి ఎకరాకి 40 కిలోలకు మించి యూరియా వేయకూడదు. పైరులో ఆకులు తెల్లగా కనిపించిన తొలి దశలోనే క్లోరిపైరిపాస్ (ఎకరానికి 500 మి. లి) మందును స్ప్రే చేస్తే పురుగు అదుపులో ఉంటుంది. పురుగు ఉధతి ఎక్కువగా ఉండి, ఆకులు గుళ్లుగా కనిపిస్తే, పైరు పై మొదట ముళ్లకంపతో లాగాలి. దీనివలన ఆకులలోని పురుగులు కింద నీటిలో పడి నశిస్తాయి. తర్వాత ఎసిఫేట్ (ఎకరానికి 300 గ్రాములు) లేదా కార్టప్ హైడ్రోక్లోరైడ్(ఎకరాకు 400 గ్రాములు) స్ప్రే చేసి పురుగులు నివారించవచ్చు.

20 వేల మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో రూ.94.75 కోట్ల నిధులతో ఇసుకమేట తొలగింపు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, దీంతో సుమారు 20 వేల మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు విరజిమ్మనున్నాయని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి చెప్పారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో సీఎం వైఎస్ జగన్ మంగళవారం నాటి సూళ్లూరుపేట పర్యటన రద్దయింది. అయితే మత్స్యకారులకు సాయం అందించే కార్యక్రమం మాత్రం వాయిదా పడలేదు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయం నుంచి తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీ మాట్లాడుతూ ఓఎన్జీసీ సంస్థ పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఓఎన్జీసీ ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.69,000, మొత్తం రూ.161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సీఎం జగన్మోహన్ రెడ్డి జమ చేయడం సంతోషకరమన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా వేలాది మంది మత్స్యకార కుటుంబాలకు ఇబ్బందిగా తయారైన పులికాట్ సరస్సు ముఖద్వారం పూడిక సమస్య ఎట్టకేలకు త్వరలో పరిష్కారం కానుందని తెలిపారు.

వర్షం కారణంగా తడలో సిఎం పర్యటన రద్దు

వర్షం పడడంతో వెనుదిరిగిన పోలీసులు

సియం పర్యటన రద్దు

ఎడ తెరప లేని వర్షం కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గం పర్యటన రద్దయింది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని మాంబట్టు వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు చేశారు. మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొని ఈ ప్రాంత మత్స్యకారుల అభివద్ధి కోసం 150 కోట్ల రూపాయలతో కొన్ని ప్రత్యేక అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి వుంది. కానీ సోమవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షం కారణంగా నాయకులు, అధికారులు ముఖ్యమంత్రి పర్యటనను రద్దు అయినట్లు ప్రకటించారు.

శ్రీసిటీని సందర్శించిన జపనీస్ బృందం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం



శ్రీసిటీని సందర్శించిన జపాన్ బృందం

జపాన్‌లోని ప్రముఖ కార్పొరేషన్‌లు, వివిధ రంగాలలోని వ్యాపార సంస్థలకు చెందిన 25 మంది వ్యాపార ప్రతినిధి బందం శ్రీసిటీని సందర్శించింది. జపనీస్ ప్రముఖ ప్రచురణ సంస్థ నిక్కన్ కోగ్యో షింబున్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన సాగింది. ప్రతినిధి బందానికి జమైకాలోని జపాన్ మాజీ రాయబారి మసనోరి నకనో, నిక్కన్ కోగ్యో షింబున్ అధ్యక్షుడు ఇమిజు హరుహిరో నాయకత్వం వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ ఈ పర్యటన నిర్వహించినందుకు నిక్కన్ కొగ్యో షింబున్‌కు ధన్యవాదాలు తెలిపారు. శ్రీసిటీ గురించి వివరిస్తూ, ఇక్కడ వ్యాపారానుకూల వాతావరణం, ఇతర వనరుల కారణంగా ప్రపంచంలోని పెట్టుబడిదారులు, ప్రత్యేకించి జపనీస్ కంపెనీలు శ్రీసిటీని తమ గమ్యస్థానంగా ఎంచుకుంటున్నాయన్నారు. దేశంలో జపాన్ కంపెనీలకు రెండో అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ నిలిచిందన్నారు. నిక్కన్ కోగ్యో యొక్క వనరులు, నెట్‌వర్క్, అనుభవం తప్పక జపాన్ లోని ఇతర ప్రముఖ పెట్టుబడిదారులకు శ్రీసిటీ ప్రత్యేకతలను పరిచయం చేస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆడపిల్లలకు స్వీయ రక్షణ ముఖ్యం

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి జిల్లా శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల నందు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని మహిళా అధ్యయన కేంద్రం ఎస్‌వియు బిసిడి, ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన వ్యాయామ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ నేడు సమాజంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని. ఇలాంటి సమయాల్లో తమను తాము రక్షించుకునేందుకు కరాటే కర్రసాము లాంటి విద్యలు నేర్చుకుని ధైర్యంగా ముందుకు పోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ఆడపిల్లలు అనే వివక్షత లేకుండా తల్లిదండ్రులు చిన్నతనం నుండే ధైర్య సాహసాలు నేర్పాలని, రుద్రమదేవి ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరవనితల కథలను తెలియపరచి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడపవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని అన్నారు. బాగా చదువుకొని శారీరకంగా సమస్యను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలు తెలుసుకోవాలని, అలాగే మానసికంగా దిశ యాప్ 100 ఇలాంటి నంబర్లకు ఆపద సమయంలో తెలియపరచి రక్షణ పొందాలని, వీటి పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

నాటకం నా ఊపిరి...జీవితం తదుపరి

కుప్పిలి వెంకటేశ్వరరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నందనం అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతి గేట్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల సమక్షంలో నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు శతజయంతి సంవత్సర ప్రారంభ సూచకంగా ఆత్మీయ సంస్కరణ, స్మారక సంచిక ఆవిష్కరణ సభ జరిగింది. సభకు నందనం అకాడమీ తరఫున డాక్టర్ పత్తిపాటి వివేక్ స్వాగతం పలికారు. శ్రీపాద కష్ణమూర్తి రచించిన ప్రార్థన గీతాన్ని జీకే సుందరం శ్రావ్యంగా ఆలపించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ యం. రమేష్ అధ్యక్షత వహించి కుప్పిలి వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలను సమర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రూపొందించిన స్మారక సంచికను ఆచార్య మధురాంతకం నరేంద్ర ఆవిష్కరించారు. కుప్పిలి వెంకటేశ్వరరావు ప్రత్యక్ష శిష్యుడు డాక్టర్ కొల్లి మోహన్ రావు మాట్లాడుతూ కుప్పిలి వారు విద్యార్థులకు ఎలా స్ఫూర్తిదాతగా నిలిచాడో సోదాహరణంగా వివరించారు. ఆకాశవాణి మాజీ సంచాలకుడు ఆకుల మల్లేశ్వరరావు, కుప్పిలి వారి జీవితం– వ్యక్తిత్వం నుండి విద్యార్థులు వ్యక్తిత్వ వికాస స్ఫూర్తిని ఏ విధంగా పొందవచ్చునో తెలియజేశారు. నక్కా రాజేంద్రప్రసాద్ వందన సమర్పణ చేశారు. మైమ్ మిమిక్రీ కళాకారుడు విజయకుమార్, సమాజసేవకులు టెంకాయల దామోదరం, యువ నటుడు ప్రదీప్ పాల్గొన్నారు.

సకాలంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



నగరంలో అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని తిరుపతి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను, కాంట్రాక్ట్ నిర్వాహకులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, ఏఈకామ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాంట్రాక్టు ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పనుల్లో జాప్యం జరగకుండా అనుకున్న మేర పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందని, నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్లు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలుంటే ఇవ్వండి

ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే త్వరగా తమకు అందించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత రాజకీయ పార్టీల నాయకులతో అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు నుండి ఏ మేరకు దరఖాస్తులు వచ్చాయి, ఎంత వరకు పరిష్కరించారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల క్రితమే ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల చేయడం జరిగిందన్నారు. జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి దరఖాస్తులు ఇవ్వాలని అన్నారు. అభ్యంతరాల దరఖాస్తులు బి.ఎల్. ఓ లకు త్వరగా అందివ్వాలని అన్నారు. వారు వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

గతుకుల రోడ్డులో...తప్పని ప్రమాదాలు..!

ప్రజాశక్తి - నాయుడుపేట

గతుకుల రోడ్డుల్లో వాహన ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఓ వైపు గ్యాస్ పైప్‌లైన్లు, మరోవైపు వాటర్‌పైప్‌లైన్లకు తీసిన కాల్వలను నామమాత్రంగా పూడ్చడంతో గుంతలమయమై వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. కాంట్రాక్టర్లు నాణ్యతగా పనులు చేయకపోవడంతో కొద్దిపాటి వర్షానికే గుంతలమయమై ఆటోలు, ద్విచక్రవాహనాలు ఇరుక్కుపోతున్నాయి. ఒక్క 25వ వార్డులోనే కాదు. పట్టణమంతా ఇదే దుస్థితి. మంగళవారం పట్టణంలోని అగ్రహారపేటలో ఓ ట్రక్ గుంతలో ఇరుక్కుపోయింది. ఆటో బోల్తా పడి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేది. కాంట్రాక్టర్లు, నాయకులు ఆదాయం చూసుకుంటున్నారే తప్ప, ప్రజల బాధలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు లేకపోలేదు. గుంతలు ప్రమాదకరంగా మారినపుడు 'ప్రమాదకర హెచ్చరిక' బోర్డులు సైతం పెట్టకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ల కోసం తీసిన గుంతలకు శాశ్వత మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతలో ఇరుక్కుపోయిన ఆటోట్రక్

22నుండి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ

ప్రజాశక్తి - తిరుపతి సిటి తిరుపతిలో డిసెంబర్ 22 నుంచి వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను (ఎస్ఎస్‌డి) టిటిడి జారీ చేయనుంది. శ్రీనివాసం, విష్ణునివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, ఇందిరా మైదానం, జీవకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బైరాగిపట్టెడ రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్‌పల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల, రామచంద్ర పుష్కరిణి సమీపంలో డిసెంబర్ 22 నుంచి 4,23,500 టోకెన్లు మంజూరు చేయనున్నారు.

శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం

తిరుపతి సిటి : శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. నవంబరు 22 నుండి 30వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హోమం(చండీ యాగం) జరగనుంది. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

రేపటినుంచి కన్యాకుమారి పవిత్రోత్సవాలు

కన్యాకుమారిలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 23 నుండి 25వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా నవంబరు 22వ తేదీన ఉదయం ఆచార్య రుత్విక్‌వరణం, సాయంత్రం 6 గంటలకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి.

పురాతన శివాలయాలకు పూర్వవైభవం తీసుకురండి

ప్రజాశక్తి -తొట్టంబేడు

పురాతన శివాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులును కలసి వినతిపత్రం సమర్పించారు. తొట్టంబేడు మండలం కాసరం గ్రామ పరిధిలో రెండు అతి పురాతన శివాలయాలు ఉన్నాయన్నారు. వీటిని ఎవరూ పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. ఈ రెండు శివాలయాలకు మరమ్మతులు చేయించి పూజలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫిబ్రవరిలో పండితులతో చతుర్వేద సభ : జేఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలో 2024 ఫిబ్రవరి నెలలో దేశంలోని ప్రముఖ పండితులతో చతుర్వేద సభ ఘనంగా నిర్వహించేందుకు విస్తత ఏర్పాట్లు చేయాలని జేఈవో సదా భార్గవి అధికారులను ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జేఈవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేఈవో మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని పరేడ్ మైదానంలో నిర్వహించే చతుర్వేద సభకు దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 1300 మంది ప్రముఖ వేద పండితులు, అహితాగ్నులు, స్మార్త పారాయణదారులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, గార్డెన్, ఆరోగ్య, వసతి, రవాణా తదితర విభాగాలు ఏర్పాట్లపై ఇప్పటి నుండి తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఏఓ శేషశైలేంద్ర, అదనపు ఎఫ్ ఏసిఏఓ రవి ప్రసాదు, డిపిపి కార్యదర్శి సోమయాజులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి మేరకు జాయింట్ కలెక్టర్ బాలాజీ , ఆర్డిఓ రవి పిచ్చాటూరు మండలంలోని ఎస్ ఎస్ బి పేట, వేలూరు గ్రామాలలో అసైన్డ్ భూములను మంగళవారం పరిశీలించారు, అసైన్డ్ భూములను పేద ప్రజలకు అర్హులైన వారికి ఇంటి పట్టా కింద , వ్యవసాయ భూములకు పంచాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఈ మేరకు వేలూరు గ్రామ రెవెన్యూ లెక్క దాఖాలలో సర్వే నెంబర్ 311,312 ఉన్న పశువుల మేత బీడు భూములను 21 మంది కుటుంబాలకు వ్యవసాయానికి పంపిణీ చేసేందుకు జాయింట్ కలెక్టర్ బాలాజీ పరిశీలించి ఈ భూములను ఆర్డిఓ ద్వారా కలెక్టర్ కి నివేదిక అందించి నిరుపేదలకు ఎమ్మెల్యే ద్వారా పంపిణీ అయ్యేలా చూస్తామన్నారు. ఎస్ఎస్‌బి పేట రెవెన్యూలో ఉన్న అసైన్డ్ భూములను కోర్టులో వుందని అవి క్లియర్ అయిన తర్వాత ఎమ్మెల్యే ద్వారా 650 మందికి ఇంటి పట్టాలకు, 400 మందికి వ్యవసాయ భూములకు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పేదవారికి ఎప్పుడూ అండగా ఉంటుందని పేదలకు అసైన్డ్ భూములు పంపిణీ చేసే విధంగా అధికారులతో చర్చించి పట్టాలు మంజూరు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల తహశీల్దార్ మధుసూదన్ రావు, వేలూరు గ్రామ సర్పంచ్ సెల్వి శేఖర్, ఎస్ ఎస్ బి పేట గ్రామ సర్పంచ్ మనోహర్, వైసిపి మండల అధ్యక్షులు కే వి చలపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ రాజు, మోహన్, పద్మనాభ, వి ఏసుదాసు, రిటైర్డ్ ఎస్సై చంద్రన్, ఎస్సై వెంకటేశ్వర్లు, డిటి, ఆర్ఐ, వీఆర్వోలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జెసితో చర్చిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన శ్రీనటరాజ కూచిపూడి కళామందిర్ బృందం సభ్యులు హరిత నాగేష్, హేమ, కృష్ణవేణి ల నాట్య ప్రదర్శన ఆహుతులను మైమరిపింపచేసింది. కళాకారులకు వన్ టౌన్ సిఐ అంజూ యాదవ్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

ఎస్‌వియూలో ఘర్షణ

- క్యాంటీన్ వద్ద బయట వ్యక్తుల బాహాబాహి
- భయాందోళనలో విద్యార్థులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత కొంతకాలంగా బయట వ్యక్తుల అసాంఘిక కార్యకలాపాలతో వర్సిటీ వాతావరణం మొత్తం పూర్తిగా గాడి తప్పింది. వర్సిటీలో ఉదయం, సాయంకాలం సమయంలో వర్సిటీకి అనుబంధంగా ఉన్న పూర్వ విద్యార్థులు, వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు కాకుండా బయట వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలతో పాటు కొన్ని అనైతిక కార్యక్రమాలకు కూడా ఎస్ వి యూనివర్సిటీ అడ్డగా మారిందని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు విషయం విద్యాలయం ఉపకులపతి, రిజిస్ట్రార్ కు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా భద్రతా సిబ్బందిని పెంచడంలో ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం వర్సిటీ క్యాంపస్‌లో క్యాంటీన్ ఎదుట బయట వ్యక్తులు రెండు గ్రూపులుగా వచ్చి బాహాబాహీగా కొట్టుకోవడంతో అక్కడున్న సిబ్బంది, విశ్రాంత బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో ఏమీ తోచని దిక్కులేని స్థితిలో కొంత మంది విద్యార్థులు నేతలు వెంటనే వర్సిటీ పోలీస్ స్టేషన్ కి చరవాణి ద్వారా సమాచారాన్ని అందించారు. అప్పటికే వర్సిటీలో జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయింది. దీన్ని పరిశీలిస్తే మూడు సంవత్సరాలుగా వర్సిటీలో భద్రత వ్యవస్థ పూర్తిస్థాయిలో దారి తప్పిందని చెప్పవచ్చు. వర్సిటీ పాలకుల ఉదాసీనత వ్యవహారంతో పరిస్థితిలో భద్రత వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని విద్యార్థి సంఘాల నేతలు, బోధన, బోధనేతర సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వర్సిటీ ఉన్నతాధికారులు భద్రతా సిబ్బందినీ పెంచి బయట వ్యక్తులు వర్సిటీలో క్యాంపస్‌లోకి రానివ్వకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అఖిల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఎస్‌వియు క్యాంటీన్ వద్ద ఘర్షణ నెలకొన్న దృశ్యం

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం అలవరుచుకోవాలి

పేదలకు అన్నదానం చేస్తున్న దాతలు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరు చుకో వాలని, పేదలకు సేవ చేయ డంలోనే సంతృప్తి వుంటుందని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు డిఆర్ యూనిసెఫ్ మెంబర్ మయూరి శ్యామ్‌యాదవ్ పేర్కొన్నారు. గూడూ రు పట్టణంలోని గమళ్ల పాలెంలో ఉన్న ఓ వై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహంలో నిరాశ్రయులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నా రు. ప్రతి నెలా క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, ఉషా, వసతి గృహ నిర్వాహకులు రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

రేణిగుంట : విమానాశ్రయం రహదారిలోని అక్షయ క్షేత్రంలో మంగళవారం పిల్లపాలెం వాస్తవ్యులు మునయ్య ధిల్లీరాణి కుమారుడు యశ్విత్ ఏడవ జన్మదిన వేడుకలను ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. మానసిక వికలాంగులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ కుమారుడి జన్మదినం సందర్భంగా మునయ్య ధిల్లీరాణి దంపతులు మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవరచుకుని ఇతరులకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముని లక్ష్మి, అక్షయ క్షేత్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

ఎరువుల దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మున్సిపాల్టీ పరిధిలోని చెన్నూరు రోడ్‌లో జి.మర్ట్ ఫెర్టి లైజర్స్, సీడ్స్ దుకాణా న్ని గూడూ రు ఎమ్మెల్యే వెల గపల్లి వరప్రసాద్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలకు నాణ్యమైన ఎరువులను అందించాలన్నారు. అనంతరం దుకాణం యజమాని, ఎంఎంసి వైస్ చైర్మన్ కొట్లు గోవర్ధన్‌కు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సతీష్ రెడ్డి, కందలి సర్పంచ్ వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

రాజస్వి దేవికి అభినందనలు

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామానికి చెందిన బెనర్జీ సతీమణి రాజస్వి దేవి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టరేట్ అందుకున్న రాజస్వి దేవికి గాజుల మండ్యం ప్రజలు అభినందనలు తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అప్లైడ్ మైక్రోబయాలజీ బయోకెమిస్ట్రీ విభాగ పరిశోధక విద్యార్థిని యం.రాజస్వి ప్రొఫెసర్ పి.సువర్ణలత దేవి ఎస్వి యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు సంయుక్త ఆధ్వర్యంలో ఏవాల్యేషన్ ఆఫ్ యాంటీ హైపర్ గ్లైసిమిక్ యాక్టివిటీ ఆఫ్ కమ్మెలినా బెంగాలెన్సిస్ అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు.

తిరుపతిలో దొంగ ఓట్లు తొలగించండి: రజనీకాంత్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో అన్ని డివిజన్లో పరిధిలో దొంగ ఓట్లు, షిఫ్టింగ్ ఓటర్లు, మృతుల ఓట్లు, ఆబ్సెంట్ ఓటర్లు గుర్తించి బిఎల్‌ఓ, బిఎల్ ఎ లకు ఆధా రాలతో అందించిన ఇప్పటి వరకు ఆయా ఓటర్లను జాబితా నుండి తొల గించలేదని తెలుగు యువత అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు వాపోయారు. ఈ మేరకు తిరుపతి ఎన్నికల అధికారి హరితకు మంగళవారం వినతి పత్రం అందించారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి ఓటు హక్కును అపహాస్యం పాలు కాకుండా దొంగ ఓట్లను, డెత్ ఓట్లను, షిఫ్టింగ్ ఓట్లను, ఆబ్సెంట్ ఓట్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ, 26, 27, 46 డివిజన్ టిడిపి అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, సుధాకర్ రెడ్డి, నాగ ప్రతాప్, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

'శ్రీరామ'లో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజ నీరింగ్ కళాశాల జాతీయ సేవ విభాగం, ఐఈఈఈ చాప్టర్ సంయుక్త ఆధ్వ ర్యం లో అన్నా స్వామి పల్లె జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల విద్యార్థులు వీడియో, పోస్టర్స్ ప్రదర్శన చేసి విద్యార్థులకు పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి, అశుభ్రత వల్ల కలిగే అనారోగ్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందు కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర తగిన సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఈఈ కన్వీనర్ డాక్టర్ ఏ.మునిశంకర్, జాతీయ సేవ విభాగం ఆఫీసర్ ఎస్.చక్రి శ్రీధర్, జిల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల మృతి తీరని లోటు

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్, ప్రభాకర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలం చిలకా వారి కండ్రిగ గ్రామానికి చెందిన వెంకటేష్ వారం రోజులుగా షుగర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మరణించారు. ఆయన భౌతిక కాయానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాల వనంలో ఉంటున్న ప్రభాకర్ నాయుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించడంతో ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుని కుమారుడైన ఇంజినీర్ ఎంపీ మోహిత్ ను ధైర్యంగా ఉండాలన్నారు. తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి పంచాయతీ సర్పంచ్ వద్ది భర్త సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన సర్పంచ్ వద్దకు బొజ్జల సుధీర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిల్ల ముని రాజా నాయుడు, డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీ బత్తల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ భూపాల్, కన్నలి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్దల వెంకటసుబ్బయ్య, భీమాల భాస్కర్, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గోపాలన్న హయాంలోనే శ్రీకాళహస్తి అభివృద్ధి

-బొజ్జల రిషితారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలోనే శ్రీకాళహస్తి అభివృద్ధి చెందిందని టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం 24వ వార్డు పరిధిలోని కొండమిట్ట ప్రాంతంలో మంగళవారం ఆమె 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు ఆమెకు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ హయాంలో శ్రీకాళహస్తిలో అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగి పోయాయన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని, శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జి కంఠా రమేష్, యూనిట్ ఇన్ ఛార్జి వినయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ భీమాల మునికృష్ణ, కోనేటి సిద్దులయ్య, భీమాల అయ్యప్ప, నాదముని, చంద్ర, ప్రశాంత్, రాఖీ పాల్గొన్నారు.

కోలాహలంగా వినోద్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి నివాస గృహంలో కనీవినీ ఎరుగని రీతిలో పలువురు ముఖ్య రాజకీయ నాయకులు, వైసిపి కార్యకర్తలు నల్లపరెడ్డి అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. అనంతరం నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆయన ఏర్పాటుచేసిన అల్పాహార విందును ప్రతి ఒక్కరూ తీసుకున్నారు. ఆయన జన్మదిన వేడుకలకు కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు,గూడూరు డివిజన్ స్థాయిలో ఉండే నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా పలువురు ముఖ్య రాజకీయ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోట హరిజనవాడ నుండి భారీగా మహిళలు ప్రత్యేకంగా వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య రాజకీయ నాయకులు, వైసీపీ కార్యకర్తలు, నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అభిమానులు

ఐఎంఎ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ జనార్ధన్

ప్రజాశక్తి -రేణిగుంట :ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా రేణిగుంట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు పేద ప్రజల డాక్టర్ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత డాక్టర్ జనార్ధన్‌ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. పేద ప్రజల డాక్టర్ జనార్ధన్ తిరుపతి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు నిర్వాహకులు, వ్యాపారులు, ఆయన సన్నిహితులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చినందుకు అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. .ఇటీవల కాలంలో హాస్పిటల్స్ పైన రోగి బంధువులు కొన్ని సందర్భా లలో దాడులు చేసిన విషయాలు ఉన్నాయని రోగికి ప్రాణం పోయడమే తప్ప డాక్టర్లు చేసేది సేవ అన్నారు. కొన్ని సమ యాలలో రోగి కి వైద్యం సహకరించక చనిపోతే అటువంటి విషయాలపై తాము సొంతంగా విచారణ చేపట్టి ఒకవేళ వైద్యుల నిర్లక్ష్యం అయితే దాని పట్ల కఠిన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షు లుగా ఎన్ను కున్నందుకు సహకరించిన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంకు ఆయన ఎంతో రుణపడి ఉంటానని తెలిపా రు. అనంతరం ఆయనకు ఆశాసంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు బిసి విద్యార్థి సంఘర్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాద్రి యాదవ్ ముస్లిం మైనార్టీ నాయకులు ఆర్ఎం రఫీ ఉల్లా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా నాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాని పుట్టిన రోజు వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి భాకరాపేట లో మంగళవారం ఘనంగా నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి బెయిల్ రాకుండా జైల్లో నిర్బందించారు. ధర్మం గెలిచింది..అధర్మం ఓడింది.. బెయిల్ వచ్చిందన్నారు. టిడిపిపై వైసిపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మాను కోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. గతంలోలా జగన్ మాయమాటలు నమ్మి ఓటు వేయద్దని పార్టీల చరిత్రచూసి ఓటు వేయాలని భవిష్యత్తు నిర్ణయించే నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. టీడీపీ-జనసేన ఐక్య పోరాటంతో టిడిపి గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ బెల్లంకొండ మురళి, మాజీ సర్పంచ్‌లు మోహన్ రెడ్డి, ఎంవి రమణారెడ్డి, గూడూరు సుబ్రమణ్యం, శివకుమార్, చంద్రశేఖర్, నాయ కులు నాగిరెడ్డి, మౌలాలి, మునస్వామి నాయుడు, గొల్లపల్లి చెంగల్ రాయుడు కార్యకర్తలు, అనుబంధ సంఘాలు అభిమానులు పాల్గొన్నారు.

మంగళంలో

చిన్నగొట్టిగల్లులో

తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని జన్మదిన వేడుకలను మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామ పంచాయతీ టిడిపి కమిటీ నాయకులు స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహంలో బాలురుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇక్కడి బాలులతో కేక్ కట్ చేసి రాబోయే ఎన్నికల్లో పులివర్తి నాని అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, సీనియర్ నాయకులు అజీస్ బాష, మాతయ్య, సదాశివం, మహిళా అధ్యక్షురాలు అనసూయ, సుధాకర్, కుమార్, గంగాధరం, జ్యోతికృష్ణ, జనార్దన్, ప్రభాకర్, విజయ్ పాల్గొన్నారు.

కరాటే బంగారు పతకం విజేతకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : యూనివర్సిటీ స్థా యి జిల్లా డిగ్రీ కళాశాలల పరిధి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన జగదీశ్వర్‌ను మంగళవారం పలువురు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి యూనివర్సిటీ స్థాయిలో బంగారు పతకం లభించిం ది. 2023-24 విద్యాసంవ త్సరానికి సంబంధించి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని డిగ్రీ కళాశా లల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించింది. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కరాటే పోటీల్లో 117 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో టిఐ బీఎస్సీ, బిఐఓ ప్రథమ స్థానం సాధించారు. యూనివర్సిటీ ఉన్నతా ధికారు ల నుంచి బంగారు పతకం అందు కున్నాడు. కళాశాల సిబ్బంది జగదీశ్వర్ కు అభినందన సభ ఏర్పాటు చేశా రు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ క్రీడ ల తో మంచి ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు వస్తా య న్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల వ్యాయా మ అధ్యాపకులు సూర్యబాబు, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, పి సుజన, నరసింహారెడ్డి, మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జగదీశ్వర్‌ను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

అభివృద్ధిని అడ్డుకోవడం భానుకు తగదు: వైసిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఒక్క శాతం నిధులు తిరుపతి అభివృద్ధి కోసం ఖర్చు చేయాలన్న తిరుపతి ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంటే అభివృద్ధికి అవరోధాలు కలిగిస్తున్న భాను తన ప్రవర్తనను మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని వైసీపీ నాయకులు పసుపులేటి సురేష్ సూచించారు. ఎక్కడి నుండో బతుకు తెరువు కోసం తిరుపతికి వచ్చిన భాను ప్రకాష్ రెడ్డి బిజెపిలో అన్ని తానే అన్నట్టుగా వ్యవహరిస్తూ తిరుపతిలో అభివృద్ధి సాగకుండా సమస్యలు సృష్టించడం సబబు కాదని హితవు పలికారు. దాదాపు 90 శాతం పైగా తిరుపతి ప్రజలు టీటీడీ నిధులు వస్తాయని హర్షిస్తుంటే ఒక్క భాను ప్రకాష్ రెడ్డి తిరుపతిలో ఎదుగుతూ అభివృద్ధి జరగకూడదని ఆకాంక్షిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఇకనైనా తన తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

ఆలీకి సర్టిఫికెట్ బహూకరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎస్‌వి యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ మురళీధర్ చేతుల మీదుగా ఉర్దూ విభాగం అధ్యాపకులు అంజాద్ ఆలీ ఉత్తమ ఉపాధ్యాయ సర్టిఫి కెట్ ను అందుకున్నారు. మంగళ వారం ఎస్వియూ క్యాంపస్ లో డీన్ ను కలిసిన అంజాద్ అలిని అభినం దించే సర్టిఫికెట్ అందిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పద్మనాభం, వైస్ ప్రిన్సిపల్ తదితరులు ఆయన్ని అభినం దించారు.

సీఐ ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని వికృత మాల సమీపంలోని నీలాద్రి నిలయంలో శ్రీ లక్ష్మీనరసింహ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రతిభా వంతుల వృద్ధుల క్షేత్రంలో ఏర్పేడు మండల సీఐ శ్రీహరి ఆధ్వర్యంలో ఏఎస్ఐ జగన్ అర్బన్ హోమ్స్, అభయ క్షేత్రం లలో భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ముక్కంటి ఆలయానికి స్ట్రెచర్ వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తికి చెందిన శ్రీ మెగా మెడి నీడ్స్ షాప్ అధినేతలు కొండూరు నంద, ముని రెడ్డి, కార్తీక్ రెడ్డి కలసి శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి స్ట్రెచర్ ను మంగళవారం వితరణ చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ స్ట్రెచర్ ను స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, బాల గౌడ్ పాల్గొన్నారు.

112.5 ఎకరాల భూమిలో నగర వనం ఏర్పాటు

ప్రజాశక్తి -వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని వెంకటగిరి తిరుపతి రోడ్డు మార్గంలో నగర వనం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మంగళవారం స్థలం పరిశీలించారు. ఈ నగరం ఏర్పాటుకు 112.5 ఎకరాల ఫారెస్ట్ భూమిని పరిశీలించి ఆరోగ్యకరమైన మొక్కలు నాటి ఆక్సిజన్ గాలి వాతావరణం పట్టణ ప్రజలకు అందించడానికి చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు. జగనన్న కాలనీకి అతి దగ్గరలో ఈ నగరవనంలో చెట్లు రోడ్లు పట్టణ వాసులు వాకింగ్ చేయడానికి అనుకూలంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

మళ్లీ జగనే సీఎం కావాలి: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని శాసనమండలి సభ్యులు, శాసనమండలి విప్ మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని 6వ సచివాలయంలో ఏపీ వై నీడ్ జగన్ కార్యక్రమాన్ని అన్నం మురళీధర్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ మళ్లీ జగన్‌ను గెలిపిస్తే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమానికి ముందు ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు, గూడూరు పట్టణ జే సి ఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు బట్ట గోపి యాదవ్, వాకాటి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి పాలఏకరి సాధికార సమితి సమావేశం

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం టిడిపి పాల ఏకరి బిసి సాధికార సమితి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎర్రావారిపాలెం మండలానికి చెందిన చిత్తూరు పార్లమెంట్ పాలఏకరి కన్వీనర్ మల్లూరు దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లూరు దేవి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బీసీలు అంతా ఐక్యంగా ఒక తాటి పైకి వచ్చి రానున్న 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలని పిలుపునిచ్చారు. బిసి మహిళలందరికి తమ హక్కులకు న్యాయం జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని టిడిపి రాష్ట్ర బిసి సాధికార సమితి కమిటీ సభ్యులు బంగారు నారాయణస్వామి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కీరమంద శ్రీనివాసులు నాయుడు,రిటైర్డ్ ఏఎస్ఐ వీర శంకర్,పూతలపట్టు నియోజకవర్గం కమిటీ మెంబర్ మన్యం శివకుమార్ నాయుడు, రమేష్ నాయుడు,పాకాల మహిళ అధ్యక్షురాలు నందీశ్వరమ్మ పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, చిన్న సింగమాల, తంగెళ్ళ పాలం, చిట్టతూరు రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రబీ సీజన్ లో 800 మెట్రిక్ టన్నుల ఎరువులను ముందుగా రైతు భరోసా కేంద్రాలకు తెప్పించగా కేవలం 400 మెట్రిక్ టన్నులు మాత్రమే అమ్ముడు పోయాయన్నారు. తక్కువగా ఎరువులు ఎందుకు అమ్ముడుపోయాయని ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ (ప్లాంట్ ప్రొటెక్షన్) ధనుంజయ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి , రైతు బరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఇటీవల కురుస్తున్న తేలికపాటి వర్షాలకు మండలంలో విష జ్వరాలు బారిన పడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారని అప్రమత్తంగా వుండాలని ప్రాథమిక వైద్యాధికారి దివాకర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య లోపం వల్లే దోమలు ఎక్కువ కావడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. మండలంలోని ప్రజలు విష జ్వరాల పై అవగాహన కలిగి ఉండాలని, దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వైరల్ ఫీవర్స్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చి నీళ్లు మాత్రమే తాగాలని వారు సూచించారు బహిరంగ ప్రదేశాలలో ఉండే ఆహార పదార్థాలను తినడం అంత మంచిది కాదన్నారు. తాజాగా ఉండే ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని, జ్వరం వచ్చి రెండు రోజులవుతున్నా తగ్గకపోవడంతో వెంటనే రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపరువైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జనసేన, టీడీపీ కూటమికి అండగా నిలవాలి

- జనసేన వినుత

ప్రచారం నిర్వహిస్తున్న జనసేన నాయకురాలు వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జనసేన, టీడీపీ కూటమికి ప్రజలు అండగా నిలవాలని జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్'లో భాగంగా మంగళవారం ఆమె శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ విశాలాక్షినగర్ లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత కోటా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో పడుతున్న బాధలు గురించి స్థానికులు ఆమెకు వివరించారు. వినుత కోటా జనసేన, టీడీపీ ఉమ్మడి మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలిపారు. ఈ కూటమిని గెలిపిస్తే భవిష్యత్తు గ్యారంటీ అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చిరంజీవి, శారద, కవిత, బత్తెమ్మ పుష్ప, రాజేష్, సురేష్, గురవయ్య, హేమంత్ , దినేష్, జనసైనికులు తులసీ రామ్, దివాకర్, కొండ మిట్ట గోపి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM
E.P.No. 75/2022
In
O.S.No. 71/2017

Challa Anjaneya Mohan Reddy ...D.Hr
Vs
1) Yeturi Prabhakar, Son of Jayaraju, Since died his L.Rs Respondents No.2 to 3
2) Yeturi Padmavathi
3) Yeturi Swaroop ...J.Drs

NOTICE

ఇందుమూలముగా పైన తెలిపిన J.Drs/రెస్పోండెంట్స్ అయిన మీపై, పై నెంబరు కేసు దాఖలు చేస్తూ దిగువ షెడ్యూల్ ఆస్తిని జప్తు కోరుచు దాఖలు చేయబడినది. రెస్పోండెంట్స్ అయిన మీకు ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు నందు 08-12-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని రాజశ్రీ కోర్టు యెదుట హాజరు అయి తెలుపుకొనవలసినది, లేని యెడల రాజశ్రీ కోర్టు వారు మిమ్మల్ని పరోక్షముగా తీర్మానించబడును.

షెడ్యూల్

కడప జిల్లా, కమలాపురం సబ్-డిస్ట్రిక్ట్, యెర్రగుంట్ల టౌన్ మరియు మండలంలోని పాత ఇంటి డోర్ నెంబరు 1/181-ఎ, కొత్త ఇంటి డోర్‌నెంబరు 1/2/68 మరియు ఖాళీ స్థలమునకు చెక్కుబంది.
తూర్పు: పి.శివారెడ్డి భూమి, పడమర: రస్తా, ఉత్తరం: చక్రిఇళ్లు, దక్షిణం : EXL ఖాళీ స్థలము.
వాయిదా తేదీ: 08-12-2023
స్థలము : కమలాపురం.
D.Hr.తరపున న్యాయవాది
B.NARAYANA REDDY
Advocate, KAMALAPURAM.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.No. 562 / 2022,
A.S.No. 7 / 2017

Between :
Smt K.Krishna Veni and another ....Petitioners / Appellants
And
Sri K.Prakash Rao and others ....Respondents / Respondents

NOTICE TO RESPONDENTS NO.2 / RESPONDENTS NO.2

1. Sri. V. Surendra Babu (R2), S/o Venkararamanaidu, Hindu, aged 41 years, Cultivation, Ramanppagaripalli Village, Panabakam Post, Chandragiri Mandal, Chittoor District. .....Respondent no.2 / Respondent no.2

The petitioners / Appellants have filed the above petition vide I.A.No.562/2022 in the above suit against you. If you have got any objection you may appear before this Court at 10:30AM on 08-12-2023either in person or through an Advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.
Hg.Date.08-12-2023
// BY ORDER OF THE COURT //
B.MURALI MOHAN ,
ADVOCATE FOR PETITIONERS/ APPELLANTS :: TIRUPATI.

గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
I.A.NO. 153 / 2020,
A.S.NO. / 2020

మల్లి అంకయ్య వగైరాలు ...పిటిషనర్లు
Vs
ఓరుగొండ సుబ్రహ్మణ్యం ....రెస్పాండెంటు
ఓరుగొండ సుబ్రహ్మణ్యం అనువారికి
S/o రామస్వామి, కుమ్మర వీధి, గూడూరు, తిరుపతి జిల్లా.

సదరు నెంబరులో అప్పీలు దాఖలు చేయుటలో గల 820 రోజుల ఆలస్యమునకు మన్నించమని కోరుచూ పిటిషన్ పెట్టినందున మీకు ఆక్షేపణలు ఉన్నయెడల తేది. 01-12-2023 ఉదయం 10.00 గం॥లకు హాజరై తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
చదలవాడ దయాకర్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు అడ్వకేట్.